# పౌరుల సాధికారత.. ఆర్థిక ప్రగతికి బాసట

**ఏ దేశ ప్రగతిలో అయినా పెట్టుబడులు కీలకం. అంతర్జాతీయంగా వాటిని ఆకర్షించేందుకు మేధోపరమైన కృషి అవసరం. ప్రభుత్వాల పనితీరు, విధానపర నిర్ణయాలు, వస్తూత్పత్తి మార్కెట్ అయ్యే మార్గాలు పెట్టుబడులకు మూలంగా మారతాయి. అప్పుడే ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. గత దశాబ్ద కాలంలో భారత్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారింది. కేంద్రం నిర్ణయాలు, పౌరుల సాధికారత, వ్యూహాత్మక నిర్ణయాలు తదితర వివరాలు తెలుసుకుందాం.**



## గ్రూప్-1 ప్రత్యేకం
## జనరల్ ఎస్సే

**భారత ఉపఖండం:**
అంతర్జాతీయ పెట్టుబడిదారుల స్వర్గధామం

- గత దశాబ్ద కాలంలో భారతదేశం ప్రపంచ పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా మారింది.
- ప్రభుత్వం తీసుకున్న సాహసోపేతమైన, వ్యూహాత్మక నిర్ణయాలు, దేశ ఆర్థిక వృద్ధి పునర్నిర్మాణమే దేశాన్ని దృఢమైన అంతర్జాతీయ శక్తిగా నిలబెట్టాయి.
- అనుకూలమైన విధానపర నిర్ణయాలు, మౌలిక సదుపాయాలపై నిరంతర పెట్టుబడులు, స్థిరమైన వృద్ధికి దోహదం చేశాయి.
- ఈ నిర్ణయాలు ఆశాజనకమైన పెట్టుబడి గమ్యస్థానంగా దేశ స్థానాన్ని బలోపేతం చేశాయి.
- ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం దేశాన్ని నగదు కొరత ఉన్న ఆర్థిక వ్యవస్థ స్థాయి నుంచి అభివృద్ధికి గమ్యస్థానంగా నిలిచే ఆదర్శనీయమైన ఆర్థిక వ్యవస్థగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది.
- అవసరం లేని చట్టాలను తొలగించడం, పరిశ్రమలు, పెట్టుబడిదారులకు సింగిల్ విండో క్లియరెన్స్ విధానం, మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పించడం, సులభతర వాణిజ్యం వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి సారించింది.
- ఈ పురోగతి దేశాన్ని ప్రపంచ యవనికపై ఓ ఉన్నత స్థానంలో నిలపడంతో పాటు వికసిత్ భారత్@2047 లక్ష్యానికి చేరువ చేయడంలో భారత్ చొరవను మరింత బలోపేతం చేసింది.

**ప్రగతిశీల ధోరణులు**

- 140 కోట్ల మంది భారతీయుల ఆకాంక్షలు తెలుసుకోకుండా ఆర్థిక ప్రగతికి మార్గాన్ని కనుగొనలేం. ఈ దిశగా కేంద్రం కీలక నిర్ణయాలు తీసుకొని పౌరుల సాధికారత దిశగా అడుగులు వేసింది.
- మేకిన్ ఇండియా, మేక్ ఫర్ ది వరల్డ్, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, కొన్ని రంగాలపై ప్రధాని మోదీ ప్రత్యేక దృష్టి సారించారు.

**ఆర్థిక వృద్ధి దిశ**

- దేశీయ ఉత్పత్తికి ప్రాధాన్యం
- మేధో సంపత్తికి న్యాయమైన ప్రతిఫలాన్ని నిర్ధారించడం.
- స్థానికంగా సంపూర్ణంగా నిర్మించే వస్తువుల తయారీకి ప్రోత్సాహం.
- అనేక వ్యూహాత్మక ప్రయత్నాలతో పాటు, అంతర్జాతీయ సంస్థల నుంచి పెరుగుతున్న ఆమోదం వంటి చర్యల ఫలితంగా దేశ వృద్ధికి మరింత బలం చేకూరి వనరులను ఆకర్షించడానికి మరింతగా ఉపయోగపడ్డాయి.
- ఈ నిర్ణయాలు దేశాన్ని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రముఖ పెట్టుబడి కేంద్రంగా నిలబెట్టాయి.
- ప్రైస్ వాటర్ హౌస్ కూపర్స్ నిర్వహించిన 27వ గ్లోబల్ సీఈవో సర్వే 2024 ప్రకారం భారత్ పెట్టుబడి గమ్యస్థానంగా ప్రపంచవ్యాప్తంగా ఐదో స్థానానికి ఎగబాకింది.
- 2023లో ఇది తొమ్మిదో స్థానంలో ఉండేది.
- ఇది పెట్టుబడిదారుల విశ్వాసం, దాని భవిష్యత్తు వృద్ధిపై నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది.
- దాదాపు 5000 మంది సీఈవోల భాగస్వామ్యంతో 105 దేశాల్లో ఈ సర్వే నిర్వహించారు.

**భవిష్యత్ అంచనాల్లోని అంశాలు**

- పీడబ్ల్యూసీ సర్వే ప్రకారం భారతీయ సీఈవోల్లో ఆశావాద దృక్పథం గణనీయంగా పెరిగింది. 86 శాతం మంది ఆర్థిక మెరుగుదల జరుగుతుందని ఆశిస్తున్నారు.
- 2023తో పోలిస్తే దేశ వృద్ధి సామర్థ్యంపై భారత సీఈవోలకు విశ్వాసం 30 శాతం పెరిగింది.
- వచ్చే 12 నెలల్లో భారత సీఈవోలు అధిక ఆదాయ వృద్ధి అంచనాలను కలిగి ఉన్నారు.
- 2030 నాటికి భారత్ మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని భారత సీఈవోలు అంగీకరిస్తున్నారు.
- జనరేటివ్ ఏఐతో సహా, ఇతర సాంకేతిక ఆవిష్కరణలపై పెరిగిన ప్రాముఖ్యత వృద్ధి అంచనాకు, వ్యాపార పునరుద్ధరణకు ప్రధాన చోదక శక్తిగా ఉంది.
- భారత్‌లో పెట్టుబడి అవకాశాల్లో పెరుగుతున్న వృద్ధిని, విదేశీ పెట్టుబడిదారుల ఆసక్తిని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, జర్మన్ చాన్స్‌లర్ ఓలాఫ్ షోల్జ్, స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ వంటి అంతర్జాతీయ నాయకులు ప్రత్యక్షంగానే సమర్థించారు.
- పిల్ సంస్థ సీఈవో టిమ్ కుక్, సుజుకీ మోటార్స్ అధ్యక్షుడు తోషిహిరో సుజుకి, డబ్ల్యూఎఫ్ ప్రెసిడెంట్ బోర్జ్ బ్రెండేలతో సహా ప్రపంచ వ్యాపార దిగ్గజాలు, ప్రతినిధులు భారత వృద్ధి అంచనాపై తమ నమ్మకాన్ని అంగీకరించారు.
- విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సులభతర వాణిజ్య సంస్కరణలను ప్రోత్సాహకానికి తీసుకున్న నియంత్రణాత్మక చర్యల ఫలితాలకు గణాంకాలే సాక్ష్యం.

**వ్యూహం, దార్శనికత**

- ప్రపంచంతో పోటీ పడేందుకు, సంక్లిష్ట నిబంధనలను తగ్గించారు, నమ్మకాన్ని ప్రోత్సహించారు.
- పోటీతత్వ కార్మిక వ్యయాలు, వ్యూహాత్మక ప్రోత్సాహకాలు ఏటా బహుళజాతి సంస్థలను ఆకర్షిస్తున్నాయి.
- ఈ నిర్ణయాత్మక చర్యలే పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచాయి.

**తీసుకున్న ప్రధాన చర్యలు**

- భారత్‌లో తయారీకి మద్దతు
- ప్రాంతీయ విధానాల సరళీకరణ
- పన్ను సంస్కరణలు, ముఖ్యంగా వస్తు, సేవల పన్ను ప్రవేశపెట్టడం
- సమ్మతి భారాన్ని తగ్గించడం
- నిబంధనలను తగ్గించడం
- ఏక గవాక్ష వ్యవస్థను ప్రవేశపెట్టడం.
- పోటీతత్వ కార్మిక వ్యయాలు, వ్యూహాత్మక ప్రోత్సాహకాలు ఏటా బహుళజాతి సంస్థలను ఆకర్షిస్తూనే ఉన్నాయి.
- దేశం ఈ దిశగా తీసుకుంటున్న చర్యలు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని మరింత పెంచాయి.

**ఫలితాలు**

- అన్ని రంగాల్లో అధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు ప్రోత్సాహం
- వృద్ధి చెందుతున్న ఐపీవో మార్కెట్
- సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్ ద్వారా రిటైల్ పెట్టుబడిదారుల భాగస్వామ్యం పెంపు
- ఈ ధోరణులు భారతదేశ ఆర్థిక సామర్థ్యంపై ప్రపంచ దేశాలకు ఏర్పడ్డ నమ్మకానికి, దేశీయ పెట్టుబడిదారుల విశ్వాసం వల్ల బలమైన స్థానిక డిమాండ్‌కు నిదర్శనం.
- ఈ సమన్విత చర్యలు స్థిరమైన పురోగతి, దీర్ఘకాలిక వృద్ధికి దారితీసే వ్యవస్థ రూపకల్పనకు దారి తీస్తుంది. చిన్న పెట్టుబడిదారులు సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్స్, అంటే సిప్‌ల ద్వారా దేశంలో పెరుగుతున్న వాణిజ్యం, దేశాభివృద్ధిపై విశ్వాసాన్ని ఉంచారు.
- రిటైల్ పెట్టుబడిదారులు కొత్త లిస్టింగ్స్‌పై ఆసక్తి చూపడంతో డిమాండ్ మరింత పెరిగింది.
- సాంకేతికత, ఆరోగ్య రంగం, తయారీ సహా వివిధ రంగాలకు చెందిన సంస్థలు ఐపీవోల ద్వారా విజయవంతంగా మూలధనాన్ని సమీకరించాయి.
- ఇది ఈ ధోరణి విస్తృత ఆధారిత స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ ధోరణులు ముఖ్యంగా బలమైన అంతర్గత డిమాండ్‌ను ప్రస్తావిస్తాయి.
- ఇది దేశీయ పెట్టుబడిదారుల విశ్వాసానికి బలాన్ని చేకూర్చింది.

**ఎఫ్‌డీఐ సరళీకరణ ప్రభావం**

- గత దశాబ్ద కాలంతో పోలిస్తే 2014-24 దశాబ్దంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు 119 శాతం మేర పెరిగాయి.
- 2000-2024 మధ్య కాలంలో భారత్ 991 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలను ఆకర్షించగా, అందులో 67 శాతం అంటే 667 బిలియన్ డాలర్లు గత దశాబ్దంలో వచ్చాయి.
- తయారీ రంగంలో 2004-14లో 98 బిలియన్ డాలర్లుగా ఉన్న విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, 2014-24 నాటికి 165 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

**వ్యాపార సులభతరంలో సంస్కరణల ప్రభావం**

- క్లీన్వెల్డ్ పీట్ మార్విక్ గోర్డెలర్ భారత ఐపీవోలపై చేపట్టిన సర్వే నివేదిక ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సర ప్రథమార్థంలో, 2023-24 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఐపీవోల నుంచి రెట్టింపు కంటే ఎక్కువ నిధుల సేకరణ జరిగింది.
- ఇది మార్కెట్ కార్యకలాపాలు పెరగడాన్ని, పెట్టుబడిదారుల విశ్వాసం పెరగడాన్ని సూచిస్తుంది.
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు చెందిన ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన గ్లోబల్ గవర్నమెంట్ బ్యాంక్ సూచీలో భారత్‌ను చేర్చారు.
- స్థిరమైన ఆర్థిక వాతావరణ, అన్ని రంగాల్లో విస్తృతమైన పెట్టుబడిదారుల ఆసక్తితో నడిచే దేశ మూలధన మార్కెట్ల మనుగడ శక్తిని ఈ వృద్ధి ప్రతిబింబిస్తుంది.
- భౌగోళిక రాజకీయ అనిశ్చితి వాతావరణం నెలకొన్నప్పటికీ 2024 ఆర్థిక ఏడాది నుంచి వేగాన్ని కొనసాగిస్తూ, 2025 ఆర్థిక ఏడాది హెచ్1 లో భారతదేశ ఐపీవో మార్కెట్ బలంగా ఉన్నందున ఈ ధోరణి కనిపిస్తుంది.

**ఆర్థిక వ్యవస్థపై వివిధ ప్రభావాలు**

- భారత ప్రభుత్వం ప్రారంభించిన ప్రాజెక్టులు దేశ పారిశ్రామిక సామర్థ్యాన్ని ఉత్తేజపరిచాయి. ఉపాధిని సృష్టించడంలో సాయపడ్డాయి.
- ఇటువంటి పెట్టుబడులు సరఫరా గొలుసుతో ముడిపడి ఉన్న దేశంలోని దాదాపు ఆరు కోట్ల ఎంఎస్ఎంఈలపై సానుకూల ప్రభావాన్ని చూపాయి.
- 2012-13లో ఎంఎస్ఎంఈ ఉపాధి 10 కోట్ల నుంచి 2024, డిసెంబర్ చివరి నాటికి 24 కోట్లకు పెరిగింది.
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో మొత్తంగా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి 17.9 కోట్ల అదనపు ఉద్యోగాల సృష్టి జరిగింది.
- పెద్ద ఎత్తున మౌలిక సదుపాయాలు, ఇంధనం, సాంకేతిక ప్రాజెక్టుల విస్తరణతో, సంబంధిత సేవలు, వస్తువులు, ఆవిష్కరణలకు పెరిగిన డిమాండ్ నుంచి ఎంఎస్ఎంఈలు ప్రయోజనం పొందాయి.
- నైపుణ్యాభివృద్ధి మెరుగైన మార్కెట్ అనుసంధానతకు దారి తీసింది.
- చిన్న వ్యాపారాల ఆర్థిక సమ్మిళితానికి దారి తీసింది.
- 2014లో ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఏర్పాటు చేసిన కొత్త పాలనా సంస్కరణలు దేశ ఆర్థిక వృద్ధిని, ప్రపంచంతో కలిసిపోయే స్వభావాన్ని గణనీయంగా మెరుగుపరిచాయి.
- దేశాన్ని దృఢమైన అంతర్జాతీయ శక్తిగా నిలబెట్టాయి.
- అనుకూలమైన విధానపర నిర్ణయాలు, మౌలిక సదుపాయాలపై నిరంతర పెట్టుబడులు, స్థిరమైన వృద్ధికి దోహదం చేశాయి.
- ఈ నిర్ణయాలు ఆశాజనకమైన పెట్టుబడి గమ్యస్థానంగా దేశ స్థానాన్ని బలోపేతం చేసింది.
- ఇది దేశాన్ని ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా దేశా స్థానాన్ని మరింత బలోపేతం చేశాయి.
- ఫలితంగా అంతర్జాతీయ సమాజంలో ప్రధాని మోదీ ఆలోచన అయిన వికసిత్ భారత్@2047 దార్శనికతను మరింతగా ప్రతిధ్వనిస్తుంది.

**'యోజన' సౌజన్యంతో..**

### విద్య, ఉద్యోగ సమాచారం

**ఫ్యాకల్టీలు..**

**హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- స్పెషలైజేషన్స్: పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, మైక్రో/మ్యాక్రో ఎకనామిక్స్ తదితరాలు
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: జూన్ 30
- వెబ్‌సైట్: https://cess.ac.in

**నేషనల్ ఈ-గవర్నెన్స్‌లో...**

**న్యూఢిల్లీలోని నేషనల్ ఈ-గవర్నెన్స్ డివిజన్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, డెవోప్స్ ఇంజినీర్, డేటాబేస్ అడ్మినిస్ట్రేటర్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మే 15
- వెబ్‌సైట్: https://nml.res.in

**టెరిటోరియల్ ఆర్మీలో...**

**టెరిటోరియల్ ఆర్మీలో ఆఫీసర్ పోస్టులకు ఇండియన్ ఆర్మీ ప్రకటన విడుదల చేసింది.**

- మొత్తం ఖాళీలు: 19
- పోస్టులు: ఆఫీసర్ (పురుష/మహిళ) (నాన్ డిపార్ట్‌మెంటల్)
- అర్హతలు: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత, వయస్సు 18-42 ఏండ్ల మధ్య ఉండాలి.
- నోట్: ఫిజికల్, మెంటల్లీ ఫిట్‌గా ఉండాలి. ఏదైనా ఉద్యోగం చేస్తూ సంపాదించుకుంటున్నవారికి ప్రాధాన్యం ఇస్తారు
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూన్ 10
- వెబ్‌సైట్: www.indianarmy.nic.in

**ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్**

- పోటీ పరీక్షలు : జనరల్ స్టడీస్, సీఏ,జీకే, ఎకానమీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సుప్రీంకోర్టులో ఏ అధికరణ కింద రిట్ వేయాలి?

## గ్రూప్స్, ఆర్ఆర్‌బీ ప్రత్యేకం
## పాలిటీ

1. అసోంలోని గిరిజన ప్రాంతంలో పార్లమెంటు రూపొందించే ఏదైనా చట్టం అమలు కాకుండా ప్రకటించే అధికారం గవర్నర్‌కు ఉంది. మేఘాలయ, త్రిపుర, మిజోరం విషయంలో ఈ అధికారం ఎవరిది?
   1. ఆ ప్రాంతపు కలెక్టర్
   2. రాష్ట్రపతి 3. ఆ రాష్ట్ర శాసనసభ
   4. ఆ జిల్లా ప్రగతి మండలి
2. కింది వాటిలో కేంద్ర జాబితాలో లేని అంశం ఏది?
   1. బ్యాంకింగ్ 2. ఇన్సూరెన్స్
   3. ఆడిట్ 4. జనాభా నియంత్రణ
3. 42వ సవరణ ద్వారా రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చిన అంశాలేవి?
   ఎ. విద్య బి. అడవులు
   సి. కొలతలు-తూనికలు
   డి. వన్యప్రాణుల రక్షణ
   ఇ. సుప్రీంకోర్టు-హైకోర్టు తప్ప న్యాయపాలన
   1. ఎ, బి, సి, డి 2. బి, సి, డి, ఇ
   3. ఎ, సి, డి, ఇ 4. పైవన్నీ
4. నిబంధన 248లో పేర్కొన్న అవశిష్టాంశాలపై చట్టం చేసే అధికారం ఎవరిది?
   1. పార్లమెంటు 2. శాసనసభ
   3. పై రెండు 4. రాష్ట్రపతి
5. మూడు జాబితాల విధానం ఏ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
   1. కెనడా రాజ్యాంగం
   2. అమెరికా రాజ్యాంగం
   3. ఆస్ట్రేలియా రాజ్యాంగం
   4. 1935 భారత ప్రభుత్వం చట్టం
6. 1935 భారత ప్రభుత్వ చట్టంలో అవశిష్టాధికారాలు ఎవరికి ఇచ్చారు?
   1. కేంద్ర శాసనసభకు
   2. రాష్ట్ర శాసనసభకు
   3. గవర్నర్ జనరల్‌కు
   4. దీనిలో అవశిష్టాంశాల ప్రతిపాదన లేదు
7. ఏ నిబంధన ప్రకారం, పార్లమెంటు రాష్ట్ర జాబితాపై చట్టం చేయలేదు?
   1. 249, 250 2. 252, 253
   3. 356, 1(బి) 4. పైవన్నీ
8. కింది వివరణలను పరిశీలించండి.
   ఎ. న్యాయమూర్తుల విచారణ బిల్లు 2006 ప్రకారం ఒక న్యాయమండలి ఏర్పడాలి. భారత ప్రధాన న్యాయ మూర్తితో సహా సుప్రీంకోర్టు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులపై ఇతర న్యాయమూర్తులపై వచ్చిన ఫిర్యాదులను ఈ మండలి స్వీకరిస్తుంది
   బి. గృహహింస నుంచి మహిళా రక్షణ చట్టం-2005 ప్రకారం ఒక మహిళ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ ముందు పిటిషన్‌ను దాఖలు చేయవచ్చు
   పై వివరణలో ఏది సరైనది?
   1. ఎ 2. బి
   3. ఎ, బి 4. ఎ, బి కాదు
9. కొలీజియం పద్ధతి ద్వారా సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులను నియమించే ప్రక్రియలో వాడే ఎంవోపీ అంటే?
   1. మెమోరాండం ఆఫ్ ప్రిన్సిపల్స్
   2. మెమోరాండం ఆఫ్ ప్రెసిడెంట్స్
   3. మెమోరాండం ఆఫ్ ప్రొసీజర్
   4. మెమోరాండం ఆఫ్ ప్రాసెస్
10. ఒక వివాదంలో అన్ని రకాల న్యాయ ప్రక్రియలు ముగిసిన తరువాత రెండో సమీక్ష తరహాలో సుప్రీంకోర్టు ద్వారా ఆవిష్కరించిన ప్రక్రియ పేరు?
    1. స్పెషల్ లీవ్ పిటిషన్
    2. క్యూరేటివ్ పిటిషన్
    3. అసాధారణ పిటిషన్
    4. జస్టిస్ పిటిషన్
11. సుప్రీంకోర్టు ఇటీవల ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 377 రాజ్యాంగ బద్ధతను పునర్‌సమీక్ష చేసేందుకు దాన్ని ఐదుగురు జడ్జిల రాజ్యాంగ ధర్మాసనానికి పంపడానికి నిర్ణయించింది. ఇది ఏ అంశానికి సంబంధించింది?
    1. లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్ అంశాలు
    2. భద్రాచలం మండలంలోని కొన్ని ప్రాంతాలను తరలించే విభజన అంశాలు
    3. వైట్‌కాలర్ నేరాలకు సంబంధించిన అంశాలు
    4. జయలలిత, తమిళనాడు ముఖ్యమంత్రి కేసు
12. బాంబే హైకోర్టు ఏ మతపరమైన సంస్థలోకి మహిళలకు ప్రవేశ హక్కు కల్పించింది?
    1. హాజీ అలీ దర్గా
    2. శని సింగనాపూర్ దేవాలయం
    3. శబరిమల దేవాలయం
    4. త్రయంబకేశ్వర్ దేవాలయం
13. కింది వాటిలో ఏ వర్గాన్ని కేంద్రం వెనుకబడిన తరగతుల (ఓబీసీ) జాబితాలో చేర్చడాన్ని సుప్రీంకోర్టు కొట్టివేసింది?
    1. ట్రాన్స్‌జెండర్లు 2. జాట్లు
    3. ముస్లింలు
    4. ఆర్థికంగా వెనుకబడిన వ్యక్తులు
14. సుప్రీంకోర్టు జడ్జిని ఏ ఆధారాలపై తొలగించవచ్చు?
    1. సరికాని తీర్పు
    2. ప్రజా సంబంధ విషయాలకు మద్దతు
    3. నిరూపితమైన దుష్ప్రవర్తన లేక అసమర్థత
    4. రాష్ట్రపతి అభీష్టం మేరకు
15. భారత ప్రభుత్వం, ఒకటి లేదా అంతకు మించిన సంఖ్యలో ఉన్న రాష్ట్రాల మధ్య వివాదాలను సుప్రీంకోర్టు ఏ పరిధి ద్వారా పరిష్కరిస్తుంది?
    1. అసలైన పరిధి
    2. సలహాపరమైన పరిధి
    3. అప్పీళ్లు వినే పరిధి
    4. నామమాత్రపు పరిధి
16. సుప్రీంకోర్టులో న్యాయమూర్తిగా నియమించడానికి అవసరం లేని అర్హత?
    1. ఒకటి లేదా అంతకుమించి హైకోర్టుల్లో కనీసం 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవం
    2. సుప్రీంకోర్టులో కనీసం 10 సంవత్సరాలు న్యాయవాదిగా పని చేసిన అనుభవం
    3. రాష్ట్రపతి దృష్టిలో ఒక న్యాయకోవిదుడిగా భావించబడటం
    4. 45 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉండటం
17. సుప్రీంకోర్టు, హైకోర్టులకు సంబంధించి కింది వాటిలో ఏ స్టేట్‌మెంట్ సరైనది?
    ఎ. హైకోర్టులకు ప్రాథమిక హక్కులను పరీక్షించే అధికార పరిధి లేదు
    బి. అన్ని రకాల అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సుప్రీంకోర్టు ఒక న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తుంది
    సి. ఆర్టికల్ 226 ప్రకారం సుప్రీంకోర్టు అధికార పరిధి ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టు పరిధి కంటే విశాలమైంది
    డి. ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టు అధికార పరిధి ఆర్టికల్ 226 ప్రకారం హైకోర్టు పరిధి కంటే విశాలమైంది
    1. ఎ, బి 2. బి, సి
    3. సి 4. డి
18. సుప్రీంకోర్టు ఏ వ్యాజ్యంలో రాష్ట్రపతి ఆర్డర్‌చే రద్దు చేయబడిన రాష్ట్ర అసెంబ్లీని పునరుద్ధరించవచ్చని ధ్రువీకరించింది?
    1. ఎస్.ఆర్.బొమ్మై వర్సెస్ భారత ప్రభుత్వం
    2. రాజస్థాన్ రాష్ట్రం వర్సెస్ భారత ప్రభుత్వం
    3. ఎ.డి.ఎం జబల్‌పూర్ వర్సెస్ శుక్లా ఎస్.ఎస్
    4. రాధాకృష్ణ అగర్వాల్ వర్సెస్ బీహార్ రాష్ట్రం
19. భారత రాజ్యాంగం దాన్ని అమలుపరచడానికి బాధ్యతను దేనికి ప్రతిపాదించింది?
    1. అన్ని న్యాయస్థానాలకు
    2. రాష్ట్రపతికి
    3. పార్లమెంట్‌కు
    4. సుప్రీంకోర్టుకు
20. సుప్రీంకోర్టు ప్రారంభ అధికార పరిధి దేనికి సంబంధించింది?
    1. యూనియన్, ఇతర రాష్ట్రాల మధ్య లేదా వివిధ రాష్ట్రాల మధ్య విభేదాలను పరిష్కరించడం
    2. అప్పీలు చేసుకోవడానికి స్పెషల్ లీవ్ పిటిషన్ మంజూరు చేసే అధికారాలు
    3. పౌరుల ప్రాథమిక హక్కులకు సంబంధించి విషయాలు
    4. రాజ్యాంగానికి సంబంధించి అన్ని కేసుల విచారణ
21. హైకోర్టుల న్యాయమూర్తులను నియమించేవారు?
    1. గవర్నర్లు 2.ముఖ్యమంత్రులు
    3. రాష్ట్రపతి 4. ప్రధానమంత్రి
22. భారత రాజ్యాంగంపై చివరి వ్యాఖ్య చేసే అధికారం?
    1. రాష్ట్రపతి 2. లోక్‌సభ స్పీకర్
    3. పార్లమెంట్ 4. సుప్రీంకోర్టు
23. జిల్లా మేజిస్ట్రేట్ ఎవరికి జవాబుదారి?
    1. భారత ప్రభుత్వం 2. రాష్ట్ర ప్రభుత్వం
    3. జిల్లా పరిషత్ 4. ఏదీకాదు
24. కొలీజియం పద్ధతిలో అత్యున్నత న్యాయస్థానపు న్యాయమూర్తుల నియామకానికి మంజూరు దేని నుంచి పొందడమైంది?
    1. రాజ్యాంగం
    2. ప్రభుత్వపు అంగీకారం
    3. అత్యున్నత న్యాయ స్థానపు నిర్ణయాలు
    4. రాష్ట్రపతి
25. న్యాయ సమీక్షలను అత్యున్నత న్యాయ స్థానం రాజ్యాంగంలో ఏ ఆర్టికల్ ద్వారా చేస్తుంది?
    1. ఆర్టికల్ 131 2. ఆర్టికల్ 132
    3. ఆర్టికల్ 32 4. ఆర్టికల్ 134
26. కోర్టుల ఆధిపత్యం దేనిలో స్పష్టంగా కనబడుతుంది?
    1. అర్ధ సమాఖ్య 2. కాన్ఫెడరేషన్
    3. సమాఖ్య విధానం
    4. ప్రభుత్వ పెట్టుబడిదారీ విధానం
27. సుప్రీంకోర్టులో ఏ అధికరణ కింద రిట్ వేయాలి?
    1. 228 అధికరణ 2. 36 అధికరణ
    3. 32 అధికరణ
    4. 226 అధికరణ
28. ప్రతి జిల్లాలో మానవ హక్కుల కోర్టుగా పరిగణింపబడేది?
    1. సెషన్స్ కోర్టు 2. కలెక్టరేట్
    3. పంచాయతీ 4. గ్రామసభ
29. సుప్రీంకోర్టు జడ్జీలు పదవీ కాలం కంటే ముందే విరమణ చేయాలంటే వారి రాజీనామా పత్రాలను ఎవరికి పంపాలి?
    1. రాష్ట్రపతి
    2. భారత ప్రధాన న్యాయమూర్తి
    3. ప్రధానమంత్రి
    4. న్యాయశాఖ మంత్రి
30. రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి తగాదాలను నిర్ణయించేది?
    1. సుప్రీంకోర్టు 2. పార్లమెంట్
    3. ఎలక్షన్ కమిషన్ 4. పైవేవీకాదు
31. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమించడానికి కావాల్సిన అర్హత?
    1. హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయమూర్తిగా లేదా హైకోర్టులో 10 సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
    2. హైకోర్టులో 5 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
    3. సుప్రీంకోర్టులో 10 సంవత్సరాలు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి
    4. న్యాయశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా కలిగి ఉండాలి
32. హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను నిర్ణయించేవారు?
    1. రాష్ట్ర ప్రభుత్వం 2. రాష్ట్రపతి
    3. ఆ రాష్ట్ర గవర్నర్ 4. పార్లమెంట్
33. కింది వివరణలు పరిశీలించండి.
    ఎ. రాజ్యాంగం కల్పించిన తన పరిధి పరిమితమైంది. దాని కారణంగా పార్లమెంట్ సుప్రీంకోర్టు పరిధిని విస్తృత పరచలేదు
    బి. సుప్రీంకోర్టు, హైకోర్టులోని అధికారులు, సేవకులు సంబంధిత ప్రధాన న్యాయమూర్తిచే నియమింపబడతారు
    పై వివరణల్లో ఏదీ/ఏవి సరైనవి?
    1. ఎ 2. బి
    3. ఎ, బి 4. ఎ, బి కాదు
34. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఏ వయస్సు వరకు పదవిలో ఉండవచ్చు?
    1. 65 2. 62
    3. 60 4. 58
35. హైకోర్టు న్యాయాధిపతులు స్వతంత్రత కాపాడటానికి వారి జీతాల కేటాయింపు?
    1. రాష్ట్ర రెవెన్యూ నుంచి
    2. కన్సోలిడేటెడ్ ఫండ్ నుంచి
    3. తగాదాలపై లభించే రెవెన్యూ నుంచి
    4. రాష్ట్రాలకు అందించే గ్రాంట్‌ల నుంచి
36. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధికి సంబంధించి కింది వాటిలో ఏ వివరణ సరైనది?
    ఎ. రాష్ట్రపతి ద్వారా సంప్రదించబడిన ఏ అంశమైనా సుప్రీంకోర్టు తన అభిప్రాయాన్ని వెలిబుచ్చే కట్టుబాటు ఉంది
    బి. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధికి సంప్రదించిన ప్రతి అంశాన్ని పూర్ణ ధర్మాసనం ద్వారా స్వీకరిస్తుంది
    సి. సుప్రీంకోర్టు సలహా అధికార పరిధికి లోబడి వెలిబుచ్చిన అభిప్రాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉండాల్సిన అవసరం ఉండదు
    డి. ఏకకాలంలో ఒకటికి మించి అంశాలను సుప్రీంకోర్టు సలహా అధికార పరిధి కింద అభిప్రాయం కోసం ప్రతిపాదించకూడదు
    సరైన సమాధానం ఎంచుకోండి?
    1. ఎ, బి 2. ఎ, సి
    3. బి, సి 4. బి, డి



**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 2 | 2. 4 | 3. 4 | 4. 1 |
| 5. 4 | 6. 3 | 7. 4 | 8. 2 |
| 9. 3 | 10. 2 | 11. 1 | 12. 1 |
| 13. 2 | 14. 3 | 15. 1 | 16. 4 |
| 17. 2 | 18. 1 | 19. 4 | 20. 1 |
| 21. 3 | 22. 4 | 23. 4 | 24. 3 |
| 25. 3 | 26. 3 | 27. 3 | 28. 1 |
| 29. 1 | 30. 1 | 31. 1 | 32. 2 |
| 33. 2 | 34. 1 | 35. 2 | 36. 2 |

**విన్నర్స్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..**